క్లుప్తంగా

సెప్టిక్‌ట్యాంక్ నీరు వదిలినందుకు జరిమానా

జన్నారం: మండలంలోని పొనకల్‌లో సెప్టిక్ ట్యాంక్ నీటిని మైదాన ప్రాంతంలో వదిలినందుకు యాజమానికి శుక్రవారం రూ.5వేల జరిమానా విధించినట్లు పొనకల్ ఈవో రాహుల్ తెలిపారు. సెప్టిక్ ట్యాంక్‌లో నీటిని ట్యాంకర్‌లో నింపి వాగు సమీపంలోని మైదాన ప్రాంతంలో వదులుతుండగా పంచాయతీ సిబ్బంది అడ్డుకున్నారని పేర్కొన్నారు. నీరు వదిలినందుకుగాను రూ. 5 వేల జరిమానా విధించినట్లు ఈవో తెలిపారు.

చికెన్ సెంటర్ యజమానులతో సమావేశం..
పొనకల్‌లో చికెన్ సెంటర్లు నిర్వహిస్తున్న యజమానులతో ఈవో రాహుల్ సమావేశం ఏర్పాటు చేశారు. చికెన్ వ్యర్థాలు దూరంగా వేయాలన్నారు. పరిశుభ్రత పాటించని యాజమానులకు జరిమానా విధిస్తామన్నారు.

క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలి



కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులతో ఎస్సై సురేశ్, నిర్వాహకులు, స్థానికులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): స్నేహపూర్వక వాతావరణంలో ఆడే ఆటల్లో ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని హాజీపూర్ ఎస్సై గోపతి సురేశ్ అన్నారు. మండలంలోని నంనూర్ పునరావాస కాలనీలో శ్రీమల్లికార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఎంపీటీసీ బాలరాజ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసగౌడ్, నాయకులు రాజమౌళి,లగిశెట్టి రాజయ్య, శ్రీనివాస్, గోపు లింగన్న, కబడ్డీ పోటీ నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



ఎలకేశ్వరంలో అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో రాధ

భీమారం: మండంలోని ఎలకేశ్వరం, ఆరెపల్లి, కొత్తపల్లి, మద్దికల్ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీవో రాధ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలకు వచ్చే పిల్లల సంఖ్యని అడిగి తెలుసుకున్నారు. ప్రతీరోజూ పిల్లలకు పౌష్టికాహారం అందించాలని టీచర్లను ఆదేశించారు. అనంతరం నర్సరీలను సందర్శించారు. ఎంపీవో సతీశ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

కష్టపడి చదవాలి

జన్నారం: పది విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఇటీవల బదిలీపై వెళ్లిన సిరిసిల్ల డీఆర్‌డీవో శేషాద్రి అన్నారు. మండలంలోని కలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన ఫేర్‌వెల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. పదో తరగతి విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. హెచ్‌ఎం కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు సాగర్, నర్సయ్య, తిరుపతి, రమేశ్, కవిత, రాజు పాల్గొన్నారు.

అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

మంచిర్యాలటౌన్: పట్టణ పరిధిలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా ఏర్పాటు చేస్తున్న వెంచర్లపై తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌కు మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అంకం నరేశ్ శుక్రవారం వినతిపత్రం అందించారు. పట్టణంలో అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్లతో మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి వెంచర్లను తొలగించాలన్నారు. రంగంపేట్‌లో అక్రమంగా వెలిసిన శ్రీరంగం హిల్స్ వెంచర్‌పై వెంటనే చర్యలను తీసుకోవాలన్నారు. లేకపోతే బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు.

తాగునీటి వసతి కల్పించాలి

వేమనపల్లి: మండల కేంద్రంలోని దస్నాపూర్ పంచాయతీ పరిధిలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేయనున్న పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని ఎంపీఓ బాపురావు పరిశీలించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు తాగునీటి వసతితో పాటు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఏహెచ్ఎస్ హెచ్‌ఎం జ్ఞానేశ్వర్, పంచాయతీ కార్యదర్శులు సిరాజ్, యూసుఫ్ ఉన్నారు.

బిల్లులు రాక.. పనులు సాగక..

- అసంపూర్తిగా నిర్మాణ పనులు
- ఇదీ పంచాయతీ భవన నిర్మాణాల తీరు



గుడిరేవులో పిల్లర్ల దశలో జీపీ భవన నిర్మాణ పనులు

దండేపల్లి: గ్రామ పంచాయతీ కార్యాలయాలకు వసతులతో కూడిన భవనాలు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. నిధులు మంజూరు చేసినప్పటికీ బిల్లులు విడుదల కాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. మరి కొన్నిచోట్ల పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. దండేపల్లి మండలంలో 19 పంచాయతీ భవనాలకు నిధులు మంజూరయ్యాయి. అందులో రాజుగూడ, వందుర్‌గూడ పంచాయతీ భవనాలకు ఐటీడీఏ నిధులు కాగా, మిగిలిన 17 భవనాలకు ఎంజీఎన్‌ఆర్ ఈజీఎస్ ద్వారా ఒక్కోదానికి రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఇందులో ఇప్పటివరకు దండేపల్లి, గుడిరేవు, చింతపల్లి, చెల్కగూడ, కాసిపేట, లింగాపూర్, పెద్దపేట, లక్ష్మీకాంతపూర్, రాజుగూడ గ్రామాల పంచాయతీ భవనాల పనులు ప్రారంభమయ్యాయి. వీటిలో కాసిపేట, చింతపల్లి గ్రామాల భవనాలు పూర్తయ్యాయి. మిగిలినవి అన్ని నిర్మాణదశలో ఉన్నాయి. కొన్ని పిల్లర్ల దశలో, మరికొన్ని ఓపెన్‌స్లాబ్ వేసి పనులు మధ్యలో ఆపేశారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి బిల్లులు విడుదల చేసి, నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈఈ విక్రమ్‌రెడ్డిని సంప్రదించగా, బిల్లులు రాని విషయం వాస్తవమే అన్నారు.

తునికాకు బోనస్ చెల్లించాలి



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

చెన్నూర్: తునికాకు కూలీలకు రావల్సిన నాలుగేళ్ల బోనస్‌ను వెంటనే చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. స్థానిక తాపీమేస్త్రీ సంఘ భవనంలో పార్టీ చెన్నూర్, కోటపల్లి, భీమారం, వేమనపల్లి మండలాల కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తునికాకు కూలీలు నష్టపోయారని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. అధికారులు వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. బోనస్ చెల్లించకపోతే కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు చందు, నాయకులు ఉమారాణి, మారయ్య, చంద్రన్న, సమ్మక్క, నగేశ్, కుమార్, పద్మ, సరిత, రాజేశ్వరి, సంధ్య పాల్గొన్నారు.

ఒలింపియాడ్ పరీక్షలో ప్రతిభ

నస్పూర్: సుచిరి ఇండియా సర్ సీవీ రామన్ ఒలింపియాడ్ స్టేట్ లెవెల్ టాలెంట్ టెస్టులో నస్పూర్ విద్యార్థులు ప్రతిభకనబర్చి స్టేట్ లెవల్ ర్యాంకులు సాధించారు. జనవరి 27న టాలెంట్ టెస్టు నిర్వహించగా గురువారం విడుదలైన ఫలితాల్లో పట్టణ పరిధిలోని మార్టిన్ గ్రామర్ హైస్కూల్‌కు చెందిన ఎస్.నిక్షితారావ్ స్టేట్ లెవల్‌లో ద్వితీయ స్థానం సాధించగా, జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో ఏ.విశ్వశ్రీ, ఏ.రిచితరెడ్డి, పి.వర్ష, ఎస్.శివముఖి, పి.సాయి, శ్రీరాఘవలు నిలిచారు. ద్వితీయస్థానంలో నాఫియా, ఏ.దీక్షితలు నిలిచారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సబిహాసుల్తానా, ఉపాధ్యాయులు మానస, సయ్యద్ మిరాన్ ఇమ్రాన్, సయ్యద్ వసీమ్ తదితరులు అభినందించారు.

మంచిర్యాల-అంతర్గాం మధ్య బ్రిడ్జి నిర్మించాలి



మాట్లాడుతున్న రఘునాథ్

మంచిర్యాలటౌన్: మంచిర్యాల-అంతర్గాంల మధ్య గోదావరినదిపై బ్రిడ్జి నిర్మించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలులో విఫలం చెందిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి వందరోజులు దాటినా ఇప్పటికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కాంగ్రెస్ అంటేనే 420 పార్టీ అని పేర్కొన్నారు. ఈనెల 18న జగిత్యాలలో నిర్వహించే ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రేకందర్ వాణి, బొద్దున మల్లేశ్, జోగుల శ్రీదేవి, పట్టి వెంకటకృష్ణ, వీరమల్ల హరిగోపాల్, బొప్పు కిషన్, అమిరిశెట్టి రాజు, బోయిని హరికృష్ణ, రాకేశ్ రెన్వా, రెడ్డిమల్ల అశోక్, కుర్రె చక్రి పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



వృద్ధురాలిని సన్మానిస్తున్న మమత సభ్యులు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల మహిళా తరంగిణి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సఖీ ఇన్‌చార్జి శ్రీలత మాట్లాడుతూ మహిళలకు సఖీ సెంటర్ రక్షణ కల్పిస్తుందని, చిన్న చిన్న కుటుంబ తగాదాలను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరిస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు సఖీ సెంటర్‌ని సందర్శించి, వారికి చేతనైన సాయం అందించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ప్రజాప్రతినిధులను, 90 ఏళ్లు పైబడిన వారిని సన్మానించారు. మమత అధ్యక్షురాలు రాచకొండ మంజుల కృష్ణారావు, గౌరవ సలహాదారులు భాగ్యలక్ష్మీ, చిదానంద కుమారి, గౌరవ అధ్యక్షురాలు ఇందిరా దేవి, ఉపాధ్యక్షురాలు లీల, సెక్రటరీ లత, జాయింట్ సెక్రటరీ పావని, కోశాధికారి నాగమణి, సలహాదారులు జ్యోత్స్న, శ్రీదేవిగౌడ్, పద్మ, సత్యప్రియ, భారతి, ఆర్.భాగ్యలక్ష్మి, సునీత, మహేందర్, వీరమణి, శృతి, శ్రీలత, జ్యోతి, రమ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

చిరుధాన్యాలు తీసుకోవాలి
కాసిపేట: గర్భిణులు, కిశోర బాలికలు, పిల్లల తల్లులు చిరుధాన్యాలు, పోషకహారాలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. మండలంలోని పెద్దనపల్లి గ్రామ పంచాయతీ న్యూ కాలనీలో పోషణ పక్వాడలో భాగంగా శుక్రవారం పోషకాహర పక్షోత్సవాలు నిర్వహించారు. అనంతరం వారితో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ టీచర్ వకుళాదేవి పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నప్రాసన
మంచిర్యాలటౌన్: జిల్లాకేంద్రంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ పక్వాడ్ కార్యక్రమాలను నిర్వహించారు. అశోక్‌రోడ్డు 3 అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో అన్నప్రాసన చేశారు. అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.
- రాజీవ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం, సీమంతాలు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్ సీహెచ్ మాధవి, ఆయా ఫర్జాన, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్
మంచిర్యాలటౌన్: బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దుర్గం అశోక్‌కు నియామకపత్రాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో అందించారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు.

జన్నారం ఎస్సైగా రాజవర్ధన్
జన్నారం: జన్నారం ఎస్సైగా గుండెటి రాజవర్ధన్ బదిలీ అయ్యారు. ఇక్కడ ఉన్న సతీశ్‌ను రామగుండం కమిషనరేట్‌కు బదిలీ చేస్తూ సీపీ శ్రీనివాసులు శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఆయన స్థానంలో మంచిర్యాల ఎస్సై రాజవర్ధన్‌ను జన్నారానికి బదిలీ చేశారు.

పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ
మంచిర్యాలటౌన్: లయన్స్ క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యాన జిల్లా కేంద్రంలోని సినిమావాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు శుక్రవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏ.బాలాజీ, జోన్ చైర్‌పర్సన్ దేగ బాబు, సభ్యులు మధుసూదన్‌రెడ్డి, హెచ్‌ఎం పి.ప్రభావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముదిగుంట ప్రభుత్వ పాఠశాలలో..
జైపూర్: ముదిగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మంచిర్యాలకు చెందిన మాధవసేవా సమితి చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, తదితర సామగ్రి పంపిణీ చేశారు. సేవాసమితి సెక్రెటరీ రవీందర్‌రెడ్డి, కోశాధికారి బాపు, సభ్యులు శ్రీనివాస్, భాస్కర్ పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి
వేమనపల్లి: వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అన్ని పంచాయతీల్లో వంద మంది కూలీలకు తక్కువ కాకుండా ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఎంపీవో బాపురావు, ఏపీవో సత్యప్రసాద్, ఈసీ మధుకర్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం
మందమర్రిరూరల్: మామిడిగట్టులో శుక్రవారం ఎన్ఆర్ఈజీఎస్ రూ. 5 లక్షల నిధులతో రోడ్డు పనులు ప్రారంభించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి మహిళా భవన్ వరకు సుమారు 120 మీటర్ల వరకు రోడ్డు వేయనున్నట్లు మాజీ సర్పంచ్ సుంకరి నంబయ్య తెలిపారు. రోడ్డు నిర్మాణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి
మందమర్రిరూరల్: పదో తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మందమర్రి ఏరియా జీఎం మనోహర్ పేర్కొన్నారు. ఈనెల 18 నుంచి టెన్త్ పరీక్షల సందర్భంగా శుక్రవారం ఏరియాలోని సింగరేణి హైస్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం 49 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు అందించారు. ఎస్వో టూ జీఎం రాజేశ్వరరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, హెచ్‌ఎం పురుషోత్తమ్ ఉన్నారు.

ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భావ వేడుకలు
నస్పూర్: ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ కాలనీలో పార్టీ జెండాను రాష్ట్ర కమిటీ నాయకుడు ప్రశాంత్ ఆవిష్కరించారు. నాయకులు రామస్వామి, నందిపాటి రాజు, చంద్రశేఖర్, రేగుంట రాకేశ్, వెంకటేశ్, హేమచంద్ర, రమేశ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ
లక్సెట్టిపేట: ఈనెల 15 నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో అమరవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభలు నిర్వహించాలని పీడీఎస్‌యూ నాయకులు తెలిపారు. స్థానిక ఐబీ ఆవరణలో వర్ధంతి పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. శ్రీకాంత్, కార్తీక్, వంశీ, శేఖర్, జీవన్, రాహుల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓటింగ్‌పై అవగాహన
నస్పూర్:తీగల్‌పహడ్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు వివిధ ఆకారాల్లో చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. హెచ్‌ఎం రామన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కులపై అవగాహన
మందమర్రిరూరల్: అందుగులపేట పంచాయతీ పరిధిలోని సింగరేణి మహిళా కళాశాలలో మహిళా శిశుసంక్షేమశాఖ అధికారి ఆదేశాలతో మహిళా హక్కులపై శుక్రవారం అవగాహన కల్పించారు. సాధికారిక హబ్ జెండర్ స్పెషలిస్ట్ మౌనిక, ఫైనాన్షియల్ లిటరసీ లిప్సిక, ప్రిన్సిపాల్ సుష్మ పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన
జన్నారం: మొర్రిగూడలో ఉపాధి పనులను మంచిర్యాల డీఆర్‌డీవో కిషన్ శుక్రవారం పరిశీలించారు. కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఏపీవో రవీందర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తాం



భీమారం: పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేక్



కోటపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్

- ఎమ్మెల్యే గడ్డం వివేక్

భీమారం: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తామని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ తెలిపారు. మండల కేంద్రంలోని నేషనల్ హైవే నుంచి పల్లె ప్రకృతివనం వరకు రూ.9 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది లేకుండా గ్రామాల్లో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొత్తపల్లి మోహన్‌రెడ్డి, నాయకులు పొడేటి రవి, బుక్యా లక్ష్మణ్, వేల్పుల శ్రీనివాస్ గుండు, తిరుపతి, అర్కాల రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు సద్వినియోగం చేసుకోవాలి
కోటపల్లి: కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వివేక్ కోరారు. మండలంలోని ఆన్నారం గ్రామంలో శుక్రవారం పర్యటించి గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు. అనంతరం గ్రామంలో మంజూరైన సీసీ రోడ్డును ప్రారంభించారు. జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాపురెడ్డి, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

జైపూర్: గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఉపాధి హామీ నిధులు రూ.3లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు, ఎస్సీకాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బోరు పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క సహకారంతో చెన్నూర్ నియోజకవర్గానికి అధికంగా నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఫయాజ్, నాయకులు సత్యనారాయణరెడ్డి, వెంకటేశం, లక్ష్మణ్, సంపత్‌రెడ్డి, వెంకటేశ్, పాపిరెడ్డి పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



నస్పూర్: క్షీరాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

బెల్లంపల్లి: అధికారంలోకి వచ్చిన వంద రోజుల వ్యవధిలో గ్యారంటీ పథకాలు ప్రారంభించడం, కులాల వారీగా 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. శుక్రవారం బెల్లంపల్లి కాంటా చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే వినోద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. బెల్లంపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ సూరిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంచందన్, కాంగ్రెస్ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు మలయ్య, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శారద, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జయరాం, నాయకులు స్వామి, నిజాముద్దీన్, శ్రీనివాస్, హరీశ్, సరోజ, శ్రీనివాస్, ఖదీర్, ప్రతాప్, వెంకటేశ్, రాజలింగు పాల్గొన్నారు.

నస్పూర్: పట్టణ రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్‌పాల్‌రెడ్డి, నాయకులు సురేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, సమ్మిరెడ్డి, మల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


మున్సిపల్‌లో సమస్యలపై నిలదీత



మాట్లాడుతున్న కమిషనర్ మల్లారెడ్డి, పక్కన చైర్‌పర్సన్ శ్వేత

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని గురువారం అత్యవసరంగా నిర్వహించారు. చైర్‌పర్సన్ జక్కుల శ్వేత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు సభ్యులు వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రధానంగా ప్రస్తావించారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా సమస్యలు ఉన్నా పరిష్కరించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. గత నాలుగేళ్లలో ఉన్న సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయని విమర్శించారు. వార్డుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు దర్శనమిస్తున్నా పారిశుధ్యంపై శ్రద్ధ చూపడం లేదని, దీంతో వార్డు ప్రజల నుంచి వ్యతిరేకతను చవిచూడాల్సి వస్తోందని ఆవేదన చేశారు. అదేతీరుగా కన్నాల డంప్‌యార్డులో చేపట్టిన నిర్మాణాల్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని మరో సభ్యుడు ప్రస్తావించారు. స్పెషల్ ఫుడ్‌ప్రాసెసింగ్ జోన్ పరిధిలో డంప్‌యార్డు పోతుందని తెలిసి కూడా ఆ ప్రాంతంలో రూ.లక్షలు వెచ్చించి కట్టడాలు చేయడం వెనుక దురుద్దేశం ఉందన్నారు. ఆ అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత వేసవిలో నీటి ఎద్దడి లేకుండా బోర్‌వెల్ మెటీరియల్ సామగ్రిని కొనుగోలు చేయాలని, చేతిపంపులకు మరమ్మతు చేపట్టాలని తీర్మానం చేశారు. కాంటా చౌరస్తాకు అంబేడ్కర్ చౌరస్తా నామకరణం చేయడానికి సభ్యులు ఆమోదం తెలిపారు. పారిశుధ్య సమస్యపై చర్చించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి.మల్లారెడ్డి, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

బెల్లంపల్లి: హక్కులపై వినియోగదారులు అవగాహన పెంచుకోవాలని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టీఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కన్స్యూమర్, కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వస్తు,సేవల కొనుగోలులో మోసాలు విస్తారంగా జరుగుతున్నాయన్నారు. ఆ మోసాల గుట్టు రట్టు చేయడానికి వినియోగదారులు కనీస అవగాహన పెంచుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, కన్స్యూమర్ క్లబ్ కన్వీనర్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ శంకర్, పలువురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయాలు కొనసాగిస్తాం



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

బెల్లంపల్లి: భగత్‌సింగ్ ఆశయాలు కొనసాగిస్తామని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, పీవైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మనోహర్ అన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి భగత్‌సింగ్ 93వ వర్ధంతి సభల వాల్‌పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ పోరాటంలో భగత్‌సింగ్ నిర్వహించిన పాత్ర భావితరాలకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. కామ్రేడ్ భగత్‌సింగ్ 93వ వర్ధంతి సభలను ఈనెలాఖరు 31వ తేదీ వరకు నిర్వహించాలని విద్యార్థి, యువజనులకు పిలుపునిచ్చారు. గ్రామగ్రామాన సభలు, సమావేశాల ద్వారా వర్ధంతిని నిర్వహించాలన్నారు. సునీత, అనిత, సాయి మధుశ్రీ, జమున, రమేశ్, విఘ్నేష్, బాబ్జీ పాల్గొన్నారు.


కాన్షీరాం జయంతి



నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్, జిల్లా ఇన్‌చార్జి సిరికొండ బోస్, కిరణ్, రాజశేఖర్, రాములు, కార్తీక్, రాజా పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఫేర్‌వెల్ వేడుకలు



దండేపల్లి: నృత్యం చేస్తున్న విద్యార్థినులు

దండేపల్లి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఫేర్‌వెల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పదోతరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పలు, సినీ, జానపద గీతాలకు విద్యార్థులు నృత్యాలు చేశారు. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కాసిపేట: ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలని దేవాపూర్ జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం రాథోడ్ రమేశ్ పేర్కొన్నారు. మండలంలోని దేవాపూర్ జెడ్పీ పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, సురేష్‌బాబు, అమ్జద్‌పాషా, లచ్చన్న, రాజేశం, రాజేష్, అనిత, రజిత, మహేశ్, కృష్ణ ఉన్నారు.